## వికలాంగులకు సొంత నిధులతో ఉచిత ట్రై సైకిళ్ల పంపిణీ

3లో






# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శనివారం 22-11-2025

పేజీలు : 0


# బార్లను తలపిస్తున్న బెల్టు షాపులు

- అధిక ధరలకు విక్రయాలు- పల్లెల్లో జోరుగా టెండర్లు
- మద్యాన్ని జోరుగా చిత్తుచిత్తుగా తాగుతున్న మైనర్ బాలలు
- వైన్ షాపుల్లో ఉండే బ్రాండ్లు, బెల్ట్ షాపుల్లో లభ్యం
- గ్రామాల్లో బెల్ట్ షాపుల వేలం పాటలు జోరు
- పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు....?
- ఆదాయమే లక్ష్యంగా అధికారుల అండ దండలు నిజమా...?
- ఎక్సైజ్ శాఖ అధికారుల కనుసన్నల్లోనే....?
- తనిఖీల పేరుతో కాలయాపన....!
- ప్రజా జ్యోతి ప్రత్యేక కథనం





**భిక్కనూరు నవంబర్ 21 (ప్రజాజ్యోతి)**

పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు మొదలుకొని మారుముల గ్రామాల వరకు రాత్రింబవళ్లు మత్తులో ఊగుతున్నాయి. గ్రామాలు, తండాల్లో పుట్టగొడుగుల్లాగా బెల్టు షాపులు వెలుస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్టు షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి పాలవుతున్నాయి. జిల్లాలోని పలు మండలాలలో అధికారిక వైన్ షాప్ కు నిత్యం వచ్చే మద్యం ప్రియులకు ఎమ్మార్పీ ధరకు అమ్మకాలు చేస్తున్నారు. కానీ సిండికేట్ కారణంతో విచ్చలవిడిగా ముందుగానే బెల్ట్ షాపులకు మందు సప్లై సమయానికి అరగంట ముందే షాప్ క్లోజ్ చేస్తున్నారు. అదేంటని మందుబాబులు అడిగితే లెక్కలు చేసుకుంటున్నాం షాప్ క్లోజ్ అయింది అంటున్నారు.గత్యంతరం లేక బెల్టు షాపులకు వెళ్లడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా పెరుగుతున్న దందా. బెల్టు షాపు నిర్వాహకులు క్వార్టర్ పై ప10 రూపాయలు, హాఫ్ పై ₹20, ఫుల్లు పై 80 రూపాయలు, బీరుపై 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. వైన్ షాపుల్లో ఉండే ప్రతి ఒక బ్రాండ్ బెల్ట్ షాపుల్లో ఉండడం గమనార్హం? ప్రతి ఒక్క గ్రామంలో గల్లి గల్లికి బెల్టు షాపులు వెలవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి, ఒక్క మాటలో చెప్పాలంటే సంబంధిత అధికారులు, పోలీసు కేవలం గుడుంబా స్థావరాలు పైనే దృష్టి పెట్టడంతో పరోక్షంగా బెల్టు షాపుల

తరువాయి 10లో

# లారీలు రాక కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం బస్తాలు

* కొనుగోలు కేంద్రాల్లో రైతుల అవస్థలు
* ఎగుమతి కోసం కొందరు.. కొనుగోలు కోసం మరికొందరు
* లారీలు వచ్చేలా చూడాలని అధికారులకు వినతి

నాగిరెడ్డిపేట్,నవంబర్21(ప్రజాజ్యోతి): ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అమ్ముకోవడానికి రైతులు తీవ్ర గోసలు


తరువాయి 7లో



# నూతన మద్యం షాపులు స్థల మార్పిడి కొరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం

* అందజేసిన దోమకొండ యువత

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న మద్యం షాపులపై గ్రామస్తులు అభ్యంతరం చేశారు. కాబట్టి దోమకొండ గ్రామంలోని మద్యం దుకాణాలు ప్రస్తుతం ఉన్న స్థలం వద్ద గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న మద్యం షాపులు స్థలం వద్ద ప్రజలకు ప్రయాణికులకు ఎలాంటి రక్షణ లేదు, గతంలో ఈ రెండు మద్యం షాపుల వద్ద జరిగిన సంఘటనలు అధికారులకు తెలిసి కూడా కూడలి వద్ద ఉన్న జనావాసాల మధ్యన గ్రామ ప్రజలు ప్రయాణించి చోట పర్మిషన్లు ఇవ్వడం జరిగింది. ఈ కూడలి వద్ద గ్రామ మహిళలు, కాలేజీ విద్యార్థులు,స్కూల్ పిల్లలు ఆర్టీసీ బస్సులలో, ఆటోలలో, స్కూల్ బస్సులలో, ప్రయాణిస్తుంటారు.



ఈ మద్యం షాపుల వలన వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ ప్రమాదాలకు గురిచేస్తున్నాయి. కావున ఈమద్య షాపులను జనావాసాలు లేని చోట ప్రజలకు అంతరాయం కలిగించని చోట ఊరి చివరన ఏర్పాటు చేయించేలా చూడాలని కోరుతున్నాము. ఈ యొక్క విజ్ఞప్తి పత్రాన్ని దోమకొండ అధికారులైన ఎమ్మార్వో మరియు ఎక్సైజ్ సీఐ కామారెడ్డి ప్రజావాణి కలెక్టరేట్లో వినతి పత్రం ఇవ్వడం కూడా అందజేయడం జరిగింది. ప్రభుత్వ అధికారులు సానుకూల స్పందన కనిపించక పోవడంతో. దోమకొండ యువత కామారెడ్డి శాసనసభ్యుల దృష్టికి తీసుకు తీసుకువచ్చారు. ఈ విజ్ఞప్తి పత్రాన్ని అందజేస్తూ విషయం పై కనీసం మీరైనా సానుకూలంగా దోమకొండ గ్రామంలో మద్యం షాప్ స్థలం మార్పు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వేణుమాధవ్, రాగుల నరేష్ గౌడ్,రాహుల్, ఎర్ర వెంకటేష్, రావుల శ్రావణ్ గౌడ్ పాల్గొన్నారు.



# మార్గదర్శకులుగా ఉపాధ్యాయులు : ఎం ఈ ఓ

* విద్యార్థుల భవితకు పునాది ఉపాధ్యాయులు
* ప్రభుత్వ పాఠశాలలో ప్రాచీన గ్రంథాలయాలతో సమానం

భిక్కనూరు నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు నవంబర్ నెల కు సంబంధించి కాంప్లెక్స్ సమావేశం బిక్కనూరు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు శుక్రవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద మల్లారెడ్డి లో హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రసనా దేవి, ఏ ఎం ఓ శ్రీనాథ్, మండల విద్యాశాఖ అధికారి రాజగంగారెడ్డి మాట్లాడుతూ... విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు సరళమైన భాషను వాడుతూ సరళమైన పద్ధతిలో విద్యాబోధన చేయాలి అన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల తీరు బట్టి వారిలోని సృజనాత్మకతను వెలికి తీయగలమని తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల నమోదు ఎక్కువగా జరిగేలా చూడాలని, విద్యతో పాటు అన్ని రంగాలలో నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా ఉపాధ్యాయుల పనితీరు ఉండాలని ఆయన తెలిపారు.




# ఇస్సన్నపల్లిలో ఫ్రైడే ఫ్రైడే

భిక్కనూరు నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామంలో శుక్రవారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ మరియు ఇన్చార్జి జిల్లా వైద్యశాఖ అధికారి విద్య ఆదేశాల మేరకు డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకొని, అన్ని పాత్రలను, నీటి తొట్టిలను శుభ్రం చేసుకుని ఎండిన తర్వాత మళ్లీ నీటిని నింపుకోవాల్సిందిగా సూచించారు. నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు పుట్టి కొత్త కొత్త వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున, దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా మనకు మనమే రక్షణ కల్పించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రాజమణి,సువర్ణ, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి కాన్వాయ్ ని అడ్డుకున్న వారిపై తక్షణమే ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి...

* విలేకరుల సమావేశంలో గిరిజన నాయకులు డిమాండ్

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 21. (ప్రజాజ్యోతి) : మంత్రి సీతక్క కాన్వాయ్ ని అడ్డుకున్న వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టి కేసులు నమోదు చేయాలని (ఎల్ హెచ్ పి ఎస్) జిల్లా అధ్యక్షులు సునావత్ గణేష్ నాయక్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. మంత్రి సీతక్క కాన్వాయ్ ని అడ్డుకున్న వారిపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ (ఎస్టీ సెల్ డిపార్ట్మెంట్) జిల్లా అధ్యక్షులు రాణా ప్రతాప్ రాథోడ్,లంబాడా హక్కుల పోరాట సమితి ( ఎల్ హెచ్ పిఎస్) జిల్లా అధ్యక్షు.కామారెడ్డి జిల్లా కమిటి తరుపున కామారెడ్డి జిల్లా పోలీస్ ఉన్నంత అధికారులను కోరారు. గురువారం రోజున సిరికొండ మండలం పాకాల గ్రామంలో అతి చిన్న వయసులో ఎవరెస్టు శిఖరం ఎక్కిన మాలవత్ పూర్ణ తండ్రి దేవదాస్ చనిపోయినందుకు మాలవత్ పూర్ణ వారి కుటుంబ సభ్యులను పమర్శించడానికి ధైర్యము ,భరోసా ఇవ్వడానికి వెళ్తున్న జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కాన్వాయ్ ను రామారెడ్డి దుర్గా



వైన్స్ లో మద్యం సేవిస్తూ , మాటుగాచి దుర్గా వైన్స్ ఎదురుగా వైన్స్ లోపలి నుండి హఠాత్తుగా సీతక్క కాన్వాయ్ పై మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి కొంతమంది బి,ఆర్,ఎస్ నాయకుల వారి అనుచరులతో రైతు ముసుగులో సీతక్క కాన్వాయ్ ను ఆకస్మతుగా ఎదురుగా వచ్చి అడ్డుకున్నారు అని అన్నారు.దీని వెనకాల ఎల్లారెడ్డి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ హస్తము ఉందని వారి పైన కూడా కేసు నమోదు చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ ని కోరుతున్నాం అన్నారు. కాన్వాయ్ వెళ్తున్న సమయంలో కారు అదుపు తప్పి డ్రైవర్ కంట్రోల్ చేయకపోతే పెద్ద ప్రమాదం జరిగేది దానికి గిరిజన మంత్రి సీతక్కను బద్నాము చేయాలని మాజీ ఎంపీపీ అగ్రవర్ణ దశరథ్ రెడ్డి పడిగల శ్రీనివాస్ కొంతమంది అనుచరులతో అడ్డు రావడం దారుణం అన్నారు. గిరిజన అమ్మాయి పూర్ణ ను పరామర్శించడానికి జీర్ణించుకోలేక ఇటువంటి పాల్పడిన సంఘటనకు చింతిస్తున్నాం అన్నారు. అడ్డుకున్న వ్యక్తులను ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పోలీసు ఉన్నంత అధికారులకు కోరారు, లేనియెడల నారెడ్డి దశరథ్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రూప్సింగ్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాట్రోత్ బద్రి నాయక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి రవి నాయక్ , టౌన్ ప్రెసిడెంట్ రౌతవన్ మోహన్ నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కామారెడ్డి డివిజన్ అధ్యక్షులు సదర్నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం గా వైద్య శిబిరం

## మెరుగైన వైద్య సేవలను అందించే దిశగా వైద్య శిబిరం నిర్వహణ

* **లయన్స్ క్లబ్ రామాయంపేట స్నేహబంధం వారి సౌజన్యంతో ప్రజా ఆరోగ్యానికై ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి హాజరుకాని గ్రామ కార్యదర్శి లక్ష్మి**




భిక్కనూరు నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో బిజెపి శాఖ లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో సామాజిక కార్యకర్త దామోదర్ రావు సామాజిక దృక్పథంతో పేద,మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సదుపాయాలు అందిస్తూ.. నిస్వార్థమైన మరియు ఆరోగ్యవంతమైన ప్రజాసేవను చేస్తూ.. శుక్రవారం రోజు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరం ఉన్నవారికి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 320 మందికి షుగర్, బీపీ టెస్ట్ లు చేయడం జరిగింది. 61 మందికి ఆపరేషన్ మరియు పరీక్షలు అవసరం ఉండడంతో వీరిని మెడిసిటీ హాస్పిటల్ కి తరలించి ఉచిత ఆపరేషన్లు మరియు పరీక్షలు చేయడం జరుగుతుంది అని వైద్యాధికారులు ఉషా, వర్షితరెడ్డి, అభ్యుదయ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు మెట్టు స్వామి, మండల ఇన్చార్జి శ్రీధర్ రెడ్డి,మండల కార్యదర్శి అథ్వెల్లి తిరుమలేష్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు యాదగిరి గౌడ్, మండల ఓబీసీ అధ్యక్షుడు చిన్నోళ్ల శంకర్,స్వామి, రాజు, లక్ష్మణ్, శ్రీను, రమేష్ మరియు వైద్య సిబ్బంది గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని విజయవంత చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# గుర్జల్ తాండ లో

## ఆంజనేయస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

గాంధారి నవంబర్ 21(ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని గుర్జాల్ తండాలో శుక్రవారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నాందేడ్‌కు చెందిన పరుశురాం మహారాజ్ ఈ ప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రత్యేక పూజలు చేసి లక్ష రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలోని చుట్టుపక్కల తండాలకు చెందిన మహిళాలు,పురుషులు, బాలబాలికలు భారీగా హాజరై శ్రీ ఆంజనేయస్వామి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు గ్రామ పెద్దలు సహకరించారు.

# వికలాంగులకు సొంత నిధులతో

## ఉచిత ట్రై సైకిళ్ల పంపిణీ

* **పిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**



కామారెడ్డి రూరల్, నవంబర్ 21, ప్రజా జ్యోతి : కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో వికలాంగులకు చంద్రన్న భరోసా ఉచిత ట్రై సైకిల్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, ఇస్రోజి వాడి గ్రామానికి చెందిన, కడారి లింగం, కామారెడ్డి హరిజనవాడకు చెందిన రాజు వీర్ సింగ్,36 వార్డ్ కి చెందిన కుమ్మరి సుమలత, వికలాంగులకు పంపిణీ చేయడం జరిగింది,గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో,మాజీ మున్సిపల్ చైర్మన్,మామిళ్ళ అంజయ్య, గౌరవ నవీన్ చిట్కూరి ప్రణీత్ నిమ్మ విజయ్ రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్లు, ఊర్దొండ రవి, జూలూరి సుధాకర్, చాట్ల వంశీ, పంపరి శ్రీనివాస్,పిడుగు మమత మాదని శంకర్ బిక్కనూరు శ్రీనివాస్ షేక్ అజిత్ స్వర్ణలత సాయిబాబా, మదన్ శంకర్ రావు,గడ్డమీది మహేష్, మామిల్ల రమేష్, సబ్బాని హరికృష్ణ, రంగ రమేష్, నవీన్, యూత్ నాయకులు, ఇమ్రాన్, బల్ల శ్రీనివాస్, కిరణ్, నర్సుల మహేష్, మున్నా, శశి, గౌస్, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య



సదాశివనగర్ నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నాణ్యమైన విద్యా లభిస్తుందని ప్రిన్సిపల్ సింగం శ్రీనివాస్ సూచించారు. గత రెండు రోజులుగా ఉన్నత పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులను చేర్పించడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కలిసి అడ్మిషన్ల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను వివరించారు. కళాశాలలో పోటీ పరీక్షలకు సంబంధించిన శిక్షణలు, ఫిజిక్స్ వాల, ఖాన్ అకాడమీ, ఆన్ లైన్, ప్లాట్ ఫార్మ్స్ ద్వారా నీట్, ఐఐటి, జి మెయిన్స్, ఈ ఏ పి సీ ఈ టీ, సి ఎ

ఫౌండేషన్ తదితర అంశాలపై కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 100% ఉత్తీర్ణత సాధించేలా కృషి చేస్తున్నట్లు సూచించారు. విద్యార్థులకు అవసరమగు అన్ని వసతులతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగించే క్రీడలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఎంపీకి వివాహ పత్రిక అందజేత

**రామారెడ్డి నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రం అన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సల్మాన్, బ్రదర్ వివాహ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, మాజీమంత్రి మహమ్మద్ షబ్బీర్ అలీ కి అదేవిధంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షాట్కర్ కు మర్యాదపూర్వకంగా కలిసి వివాహ పత్రికలు అందజేయడం జరిగిందని రామారెడ్డి మండల మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు.**





## మంత్రి సీతక్కకు తీర్థప్రసాదాలు అందజేత

రామారెడ్డి నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క జిల్లా పర్యటనలో భాగంగా గురువారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్‌కుమార్ షెట్కర్ లు శ్రీ కాలభైరవ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద పండితులు వారికి దేవాలయ చరిత్రను వివరించడం జరిగింది. తదుపరి స్వామివారి ప్రసాదము,స్వామివారి కండువాలతో సన్మానం చేశారు.మంత్రి సీతక్క కాలభైరవ స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.అని జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ అంబాయి ప్రసాద్ తెలిపారు.




## పిల్లలకు అర్థమయ్యేలా బోధించాలి

రామారెడ్డి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండలంలోని రంగంపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం కాంప్లెక్స్ స్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా అబ్జర్వర్ డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ పిల్లలకు ఇష్ట తరంగా బోధించాలని సూచించారు. పిల్లలకు బోధనలలో సులువతరంగా అర్థం అయ్యేలా బోధించాలని అన్నారు రంగంపేట పాఠశాల వాతావరణం ఆహ్లాదకరంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆనంద్ రావు , కాంప్లెక్స్ హెచ్ ఎం ఆనంద్, జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ నాగేందర్,వివిధ ప్రాథమిక పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు సీఆర్పీలు పాల్గొన్నారు.

### గంగారం తండాలో
## ఫ్రైడే గ్రేడ్ నిర్వహించిన ఆశ వర్కర్

* **గంగారం తండాలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన**

ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 21 : ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామంలో శుక్రవారం ఫ్రైడే గ్రేడ్ సందర్భంగా ఆశ వర్కర్ జ్యోతి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ చలి తీవ్రత ఎక్కువ ఉన్న నేపథ్యంలో ఆరోగ్యం జాగ్రత్త అంటూ పలు సూచనలు చేశారు. చలి తీవ్రత గత వారం రోజులుగా ఎక్కువ ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఎవరికైనా జలుబు, దగ్గు,దమ్ము,ఉన్నట్లయితే ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం



గోరువెచ్చటి నీరు తీసుకోవడం వల్ల దగ్గు దమ్ము జలుబు వంటి వాటిని అరికట్టవచ్చని సూచించారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చలికాలంలోనే దోమలు ఎక్కువగా ఉంటాయని దీనివల్ల మలేరియా ఫైలేరియా డెంగ్యూ వంటి జ్వరాలు రావడం జరుగుతుందని సూచించారు. ఇండ్లలో కొందరు కుళాయిలలో నీటిని ఎప్పటికప్పుడు నిలువ లేకుండా శుభ్రపరుస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆశ వర్కర్ పాశం జ్యోతి తెలిపారు.

# నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

* **పెండింగ్ లో ఉన్న కేసుల గురించి డిఎస్‌పి, సిఐ, ఎస్‌ఐలను అడిగి కేసు ఫైల్స్ ను పరిశీలించడం జరిగినది**
* **ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవండి.**
* **రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ముందస్తు ప్రణాళికలు**
* **జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర**




కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 21. (ప్రజాజ్యోతి) : శుక్రవారం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై సమీక్ష చేస్తూ, ముఖ్యంగా గ్రేవ్ కేసుల్లో ఎస్ ఓ పి ప్రకారం నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరపాలని తద్వారా బాధితులకు అండగా నిలవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో పాటు విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని, లాంగ్ పెండింగ్ కేసుల చేధనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించాలని ఎస్పి అదికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎస్.హెచ్.ఓలు తమ ఏరియాలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఆ ప్రాంతాలలోని సమస్యలను తెలుసుకోవాలని చెప్పారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామలపై పూర్తి అవగాహన కలిగి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, చిన్న ఘటనకైనా సమాచారం వచ్చే విధంగా గ్రామస్థులతో బలమైన సంబంధాలు ఏర్పాటు చేసుకొనేలా సిబ్బందికి తరచూ తెలియజేయాలి. రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల కదలిక పై నిఘా ఉంచి, తరుచూ చెక్ చేయాలని అన్నారు. బ్లూకోల్ట్స్ మరియు నైట్ పెట్రోలింగ్ సిబ్బంది "పాపిలోన్ డివైస్" లను వినియోగిస్తూ.. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు.విమెన్ సేఫ్టీ, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి ప్రజలకు నిరంతరం అవగాహన కలిపిస్తూ వారిని చైతన్య పరచలాని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలను రాష్‌గా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం తగదు అని స్పష్టం చేశారు. డయల్ 100 ద్వారా కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలవాలని ఎస్పి సూచించారు. డీజీపీ గురువారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పోలీసులు పార్థీ గ్యాంగులను పట్టుకోవడంలో చూపిన చురుకుదనాన్ని ప్రత్యేకంగా అభినందించారు అని ఎస్పీ తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, ఫ్రీ & ఫెయిర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యం. ప్రతి పోలీస్ అధికారి గ్రామాల పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. సోషల్ మీడియాలో అసాంఘిక ప్రచారంపై పటిష్ట నిఘా ఉంచాలి. చెడు ప్రవర్తన గల వారిపై బైండోవర్ చర్యలు తీసుకోవాలి. పోలీసులు ప్రజలతో మమేకమై సమాచారం సేకరించి, ఎన్నికల వాతావరణాన్ని భద్రంగా ఉంచాల్సిన అవసరం ఉంది అని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, డీఎస్పీలు శ్రీనివాసరావు, విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మదుసూధన్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి, పిసిఆర్ ఇన్స్పెక్టర్ నరేష్, సిసియస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# చేతికి వచ్చిన పంటను కోయకుండా అడ్డుకుంటున్నారు

* **వరి కోత యంత్రాల యజమానులకు కుల బహిష్కరణ విధించామని పేర్కొన్న పెద్దలు**
* **దిక్కు తోచని స్థితిలో పోలీసులను అశ్రయించిన బాధితులు**

ఇందల్వాయి నవంబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్) : ఇందల్వాయి మండలంలోని మెగ్య నాయక్ తండాకు చెందిన దేగవత్ రాజు నాయక్ అనే రైతు శుక్రవారం ఇందల్వాయి పోలీస్ స్టేషన్ లో చేతికి వచ్చిన పంటను వరి కోత యంత్రాలతో కోయనీయడం లేదని ఆరోపిస్తూ ఇందల్వాయి ఎస్సై సందీప్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు, ఆయన తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి గన్నారం రెవిన్యూ పరిధిలోని మేఘ్య నాయక్ తండాకు చెందిన సర్వేనెంబర్ 585లోగతంలో ఇచ్చిన పోడు




భూములలో భాగంగా తమ కుటుంబానికి వచ్చిన 18 విశాల భూమిలో వరి తో పాటు ఆరుతడి పంటలు వేయడం జరిగింది అని అన్నారు, అట్టి భూమిని కొందరు ఆటవిశాఖ అధికారులతో కుమ్మక్కై తమ భూమికి వెళ్లకుండా చుట్టూ ఫ్రెంచ్ ఏర్పాటు చేశారని ఆరోపించారు, ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ చెందిన పూర్య నాయక్ తో పాటు 35 మంది కక్షగట్టి తమ వ్యవసాయ క్షేత్రంలో ki వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తమకు కుల బహిష్కరణ విధించడం జరిగిందని తెలిపారు, వరి కోత యంత్రాల యజమానులతో తమ వరి ధాన్యాన్ని కోసేందుకు రావాలని వేడుకోగా సదర్ యజమానులు కుల బహిష్కరణ ఉండటం వల్ల తాము రాజు నాయక్ కు చెందిన పంట పొలాన్ని కోయలేమని తెలిపారని బాధితులు రోదిస్తూ ఇందాక పోలీస్ స్టేషన్ వద్ద తెలిపారు. ఆయన వెంట ఇద్దరు కుమారులు. భార్య. కోడలు తదితరులు ఉన్నారు

## చిన్న మల్లారెడ్డి పాఠశాలలో
# కాంప్లెక్స్ మీటింగ్ ఘనంగా నిర్వహణ



కామారెడ్డి రూరల్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి): కామారెడ్డి మండలం, చిన్న మల్లారెడ్డి ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల అభివృద్ధి, పాఠశాల సదుపాయాల పురోభివృద్ధి వంటి అంశాలపై కాంప్లెక్స్ మీటింగ్ శుక్రవారం రోజు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ), కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మీటింగ్‌లో తాజాగా అమల్లో ఉన్న విద్యా విధానాలు, ఫౌండేషన్ లిటరసీ & న్యూమరసీ (అప్పలెన్ ) కార్యక్రమం పురోగతి, విద్యార్థుల హాజరు శాతం, నేర్పు-నైపుణ్యాల అభివృద్ధి, పాఠశాల పరిశుభ్రత, మధ్యాహ్న భోజన నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది.ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు తీసుకుంటున్న కృషిని ప్రశంసించారు. విద్యార్థుల మౌలిక నైపుణ్యాల మెరుగుదలకు కొత్త బోధనా విధానాలను అనుసరించాలని సూచించారు. ఉపాధ్యాయులు తమ తరగతుల్లో అమలు చేస్తున్న సృజనాత్మక పద్ధతులు వివరించారు. తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని, విద్యార్థుల హాజరును పెంచడంపై దృష్టి పెట్టాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కళాచాతుర్యాన్ని ప్రతిబింబించే పోస్టర్లు, ప్రాజెక్ట్‌వర్క్‌ను కూడా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎల్లయ్య కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సాయి రెడ్డి, లింగం ఉపాధ్యాయులు హనుమాన్లు, స్వామి ,కృష్ణారావు సీఆర్పీలు చిరంజీవి, రాములు, కాళిదాస్, బాలయ్య, కవిత తదితరులు పాల్గొన్నారు

## నేడు గాంధారికి
# ఎమ్మెల్యే మదన్ మొహన్ రాక




గాంధారి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నేడు గాంధారి కేంద్రానికి రానున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.కార్యక్రమ వివరాలను వెల్లడిస్తూ పార్టీ నాయకులు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేసే ఈ కార్యక్రమం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేష్ ఆధ్వర్యంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగసాని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎంవైఎఫ్ నాయకులు, అభిమానం గల కార్యకర్తలు, రైతులు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం ఉదయం 11:00 గంటలకు గాంధారి రైతు వేదికలో జరుగుతుందని నాయకులు వెల్లడించారు.

## ఇంటి వద్దకే
# కల్యాణ లక్ష్మి – షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



రాజంపేట, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : ఒకప్పుడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లేదా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పొందాలంటే కార్యాలయాల చుట్టూ తిరిగి నానా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉండేది. దళారుల అడ్డదారులు, నేతల అనుకూలత——ఇవి చెక్కులు పొందడంలో కీలక పాత్ర పోషించేవి. అయితే ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పేదవాడి ఇంటికే సంక్షేమాన్ని చేర్చాలన్న లక్ష్యంతో కార్యక్రమాలు ప్రజల వద్దకే తీసుకువెళుతోంది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి ఆధ్వర్యంలో రాజంపేట మండలంలోని పలు గ్రామాల్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారుల ఇండ్ల వద్దకే పంపిణీ చేశారు. గ్రామాల వారీగా స్థానిక నాయకులు నేరుగా లబ్ధిదారులను కలుసుకుని వారి సమస్యలు విని చెక్కులను అందజేయడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గతంలో చెక్కుల కోసం మధ్యవర్తులను ఆశ్రయించి డబ్బులు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే చెక్కులు అందజేయడం శ్లాఘనీయమని ప్రజలు అభిప్రాయపడ్డారు. సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల అంచుల దాకా చేర్చే ఎమ్మెల్యే మదన్మోహన్ తీరు ప్రశంసార్హమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సల్మాన్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు వినోద్, మండల సీనియర్ నాయకులు శంకరిగారి బాలరాజ్, సజ్జీవ్ రెడ్డి, సహాదేవ్, భీమరి శ్యామయ్య, స్వామి యాదవ్, షేర్ సింగ్, సట్టిగారి రవి, నర్సింలు, తుల రవి, లక్ష్మన్, నారాయణ, శ్రీధర్, బలెందర్, ప్రభాకర్, బీరయ్య, గ్రామ అధ్యక్షులు శశికాంత్, చౌదరి రాజు, అనిల్ గౌడ్, సిద్దిరాం రెడ్డి, పూర్ణచందర్, యూత్ అధ్యక్షులు భాస్కర్, మహేష్, డాకా గౌడ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులపై కేసులు
## నమోదు చేయడం ఖండిస్తున్నాం

*** మండల అధ్యక్షుడు ఎన్ రాజిరెడ్డి**

రామారెడ్డి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలో శుక్రవారం భారతీయ కిసాన్ సంగ్ అధ్యక్షులు ఎన్ రాజిరెడ్డి మాట్లాడుతూ ఎఫ్ సి ఐ కొనుగోలు కేంద్రం వద్ద గురువారం మంత్రి సీతక్కకు సన్న వడ్లకు యాసంగి బోనస్ రాలేదు, ఈసారి ఖరీఫ్ పంటకు సన్న వడ్ల కొనుగోలు డబ్బులతో పాటే వేస్తామని రాష్ట్రముఖ్యమంతి రేవంత్ రెడ్డి ప్రకటించారు.రైతులకు కొనుగోలు కేంద్రంలో అమ్ముకున్న ధ్యాన్యానికి బోనస్ డబ్బులు రాకపోవడతో సీతక్క కు రైతుల పక్షాన వినతి పత్రం అందజేయడానికి రైతులు సంఘటితమయ్యారు. ఇట్టి విషయం పై మంత్రి సీతక్క మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం,నిజమైన రైతులు కారని,రైతులపై కేసులు నమోదు చేయడం బాధాకరం అన్నారు. వెంటనే మంత్రిసీతక్క రైతులకు క్షమాపణలు చెప్పి కేసులు ఎత్తివేయాలని, మండల భారతీయ కిసాన్ సంగ్ అధ్యర్యంలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంగ్ మండల కమిటీ సభ్యులు తిరుపతి, సుద్దాల లింగం, నారాయణ, భూమిరెడ్డి, నర్సింలు, వివిధ గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభం...

నాగిరెడ్డిపేట్, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని గోలిలింగాల గ్రామంలో మంజూరైన సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి ఎస్సి సబ్ ప్లాన్ కింద రూ.10లక్షలతో సీసీ రోడ్డు,డ్రైనేజి నిర్మాణ పనులు మంజూరయ్యాయని అందులో భాగంగా శుక్రవారం సీసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామా అధ్యక్షుడు లింగం నాయకులు సురేందర్ గౌడ్,బాబు,శివకుమార్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుకకు అడ్డుకట్ట వేయాలి

* **కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ల్యాగల ప్రసాద్**



రామారెడ్డి నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలో అక్రమ ఇసుక పై సహించేది లేదని ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుకను తప్పుదోవ పట్టించకుండా నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇసుక పంపిణీ విషయంలో కాంగ్రెస్ పార్టీ సహకరిస్తుందని, పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక మాఫియాపై వెంటనే కఠిన చర్యలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ క్రమంలో కొందరు వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ పేరును వాడుతూ, పార్టీ కి మచ్చ తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వ్యక్తి గత లాభాల కోసం వర్గాలు సృష్టిస్తూ పార్టీకి నష్టం కలిగించే చర్యలు కొందరు నేతలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.ఇలాంటి వారిని కాంగ్రెస్ అధిష్టానం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇలాంటి వారిని పై విచారణ జరిపి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రామారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రజలు, కార్యకర్తలు మదన్ మోహన్ నాయకత్వాన్ని స్వాగతించాలని పిలుపునిచ్చారు.



# అంతరాష్ట్ర దొంగ నోట్ల తయారీ, చలామణి చేసిన ముఠాలోని ఒకరిపై పిడియాక్ట్ అమలు

- **దొంగ నోట్ల తయారీ, చలామణి చేసిన రెండు కేసుల్లో నిందితుడికి నిర్బంధ ఉత్తర్వులు..**
- **ఒక సంవత్సర కాలం పాటు బెయిల్ లేకుండా జైలుకే పరిమితం**

* **జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర**

కామారెడ్డి ప్రతినిధి; నవంబర్ 21.(ప్రజాజ్యోతి) : కామారెడ్డి పట్టణ పిఎస్ పరిధిలోని వైన్స్‌లో రెండు నకిలీ రూ 500 నోట్లు వినియోగించిన ఘటనపై మేకల అఖిల్ చేసిన ఫిర్యాదు ఆధారంగా సి ఆర్ నెంబర్ .551/2025, యు/ఎస్179, 318(4) బి.ఎన్.ఎస్. కేసు నమోదు చేశారు. ఈ కేసును దర్యాప్తు చేసిన జిల్లా పోలీసులు తెలంగాణ, వెస్ట్ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 8 మంది నిందితులను 11.10.2025 నాడు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ప్రధాన నిందితుడు కరెన్సీ కాట్ని @ లఖన్ కుమార్ దుబే (33) మధ్యప్రదేశ్ రాష్ట్రం, ఇట్టి నిందితునిపై కామారెడ్డి మరియు కోల్‌కతాలో కూడా కేసులు నమోదు అయినవి. ప్రస్తుతం ఇతను నిజామాబాద్ సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, కామారెడ్డి జారీ చేసిన పి.డి యాక్ట్ ఉత్తర్వులను, కామారెడ్డి పట్టణ ఎస్ హెచ్ ఓ నరహరి, హెడ్ కానిస్టేబుల్ వి.ఎల్. నర్సింలు శుక్రవారం జైలులో ఉన్న నిందితునికి అధికారికంగా అందజేశారు. ఈ నిందితుడు ఫేక్ కరెన్సీ చలామణి ద్వారా ప్రజల్లో భయం, అనిశ్చితిని సృష్టిస్తూ, సమాజ అశాంతి నెలకొల్పుతున్న నేపథ్యంలో, తిరిగి శాంతి, భద్రతను పునరుద్ధరించాలనే ఉద్దేశ్యంతో పిడి యాక్ట్‌ను అమలు చేయడం జరిగిందని అన్నారు. ఈ చట్టం ప్రకారం నిందితుడు ఒక సంవత్సరం వరకు నిర్బంధంలో ఉండే అవకాశం ఉంది. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతు అమాయక ప్రజలను మోసం చేసి, నేరస్తులు మన దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అక్రమంగా డబ్బులు సంపాదించేలా తరచూ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవు. సమాజంలో అస్థిరత, భయం సృష్టించే వారిని నిర్బంధించేందుకు పిడి యాక్ట్‌ను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. నేరాలు మానుకుని బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని అన్నారు. నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంలో పోలీసు శాఖ ఎలాంటి వెనుకంజ వేయలేదని అని స్పష్టం చేశారు.

# రైతుల పక్షాన మాట్లాడితే కేసులు పెడతారా..!

* **మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ డిమాండ్**



రామారెడ్డి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండలానికి గురువారం పర్యటనకు వచ్చిన మంత్రి సీతక్కని సన్న వడ్లకు బోనస్ ని ఇవ్వాలని అడగడానికి వచ్చిన రైతులతో ప్రవర్తించిన తీరును మరియు రైతులతో అసభ్యంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండించిన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, శుక్రవారం రామారెడ్డి మండలానికి చేరుకుని కొనుగోలు కేంద్రంలోని రైతులతో మాట్లాడడం జరిగింది. వరి కోత తర్వాత కొన్ని చాలా ధాన్యం నిలువ ఉండడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రైతులు, రైతుల పక్షాన బిఆర్ఎస్ నినేతలు కలిసి తమ సమస్యలను విన్నవించడానికి వినతి పత్రం అందజేయు తరుణంలో మంత్రి సీతక్క ఆవేశంతో రైతుల పట్ల కర్కశంగా ప్రవర్తించి రైతుల బాధలను వినకుండా మీరు అసలు రైతులేనా, మీరు రైతులు కారని తాగి వచ్చి కావాలనే నన్ను అడ్డుకుంటున్నారని దూషిస్తూ అక్కడున్న రైతులపై కేసు పెట్టించడం జరిగింది.రామారెడ్డి రైతులను కలిసిన మాజీ ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడుతూ రైతులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నాడు కెసిఆర్ ప్రభుత్వం లో రైతును రాజు చేశారు.రైతులు పండించిన పంటలను సకాలంలో కొని వారి ఖాతాలలో డబ్బులను వారంలోపే జమ చేసేవారని గుర్తు చేసారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎన్నికల సమయంలో తప్ప రేవంత్ రెడ్డికి రైతుల బాధలు కనబడవని ఆగ్రహం వ్యక్తం చేసారు. అమలు కాని హామీలను ఇచ్చి రైతులను మోసం చేసి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కాక రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు. రామారెడ్డి మండల పర్యటనకు వచ్చిన మంత్రి సీతక్క రైతుల పట్ల ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండిస్తూ వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఆరుగురుపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని మరియు వెంటనే సన్న వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, పడిగల శ్రీనివాస్, రెడ్డి మల్లేష్, తొత్తుల గంగారాం, జంగం లింగం,బానూరి నర్సారెడ్డి, లాగాల మైపాల్,బిఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కాన్వాయ్ ని అడ్డుకోవడం ఖండిస్తున్నాం

* **జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి**



రామారెడ్డి నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలో గురువారం రాష్ట్ర మంత్రి, గిరిజన బిడ్డ సీతక్క,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ,ఉమ్మడి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా, బి ఆర్ ఎస్ నాయకులు రామారెడ్డి మండల కేంద్రంలో కాన్వాయ్ ని అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గీరెడ్డి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను నిర్వహిస్తున్నామని, రైతులకు గతం లో రెండు లక్షల రుణమాఫీ, సకాలంలో వరి కొనుగోలు,ఖాతాలో డబ్బులు వేయడం, సన్నాలకు రూ 500 బోనస్, పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న ప్రజా ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇస్తూ ప్రజల పక్షాన నిలబడవలసిన ప్రతిపక్ష నాయకులు, తమ స్వలాభం కోసం పన్నాగం ఇలాంటి దుర్చర్యకు పాల్పడితే, రాజకీయంగా నష్టపోతారని, ప్రజల్లో ఆదరణ కరువు అవుతుందని పేర్కొన్నారు. కేటీఆర్ మీ శ్రేణులకు సరైన సలహాలు సూచనలు ఇవ్వండి. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో , ప్రజా సంఘాలు వినతి పత్రాలను అందజేసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచిస్తే, వారిని ఎవరైనా అడ్డుకున్నారా, ఇలాంటి దుశ్చర్యలను ఇకనైనా మానుకొని, ప్రజలకు, ప్రజా అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును ఇకనైనా గౌరవించి, అసత్యాలను, అబద్దాలను మానుకోండి. ప్రజల కోసం మీ ప్రతిపక్షపాత్రను పోషించి, ప్రజా ప్రభుత్వంలో ప్రజాభివృద్ధికి సహకరించండి. అడ్డగింతలు, అరాచకాలతో బిఆర్ఎస్ సాధించేదేమీ లేదు అని అన్నారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో నకిలీ ఫైనాన్స్ సిజనర్లు



* **పోలీసులకి అప్పగించిన వాహనదారుల యజమానులు**

కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 21. (ప్రజాజ్యోతి) : కామారెడ్డి మహేంద్ర ఫైనాన్స్ లో సీజర్లమంటూ వాహనదారుల వద్దకి వెళ్లి వాహనాలని సీజ్ చేస్తున్న నలుగురు నకిలీ సీజర్లు అనుమానంతో ఆ నలుగురు నకిలీ సీజర్లని పోలీసులకి అప్పగించిన వాహనదారులు

## పలు అభివృద్ధి పనులు
# ప్రారంభించిన ఎమ్మెల్యే

బిబిపేట్ మండల్, ప్రజా జ్యోతి, నంబర్ 21 : బీబీపేట మండల కేంద్రంలో శాసనసభ్యులు శ్రీ కాటిపల్లి వెంకటరమణరెడ్డి బీబీపేట్ మండలంలోని శివర్ రాంరెడ్డి పల్లి, జనగామ గ్రామలలో తన స్వంత నిధులతో రెండవ విడతలో ఇచ్చిన మాట ప్రకారం ఫంక్షన్ హాల్ షెడ్డుల నిర్మాణాలకి ఈ రోజు భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కామారెడ్డి అసంబ్లీ కన్వీనర్ కుంట



లక్ష్మారెడ్డి కుల సంఘ సభ్యులు, బిజెపి మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు





పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

బిబిపేట్ మండల్, ప్రజా జ్యోతి, నంబర్ 21 : బీబీపేట మండల కేంద్రంలో శాసనసభ్యులు శ్రీ కాటిపల్లి వెంకటరమణరెడ్డి బీబీపేట్ మండలంలోని శివర్ రాంరెడ్డి పల్లి, జనగామ గ్రామలలో తన స్వంత నిధులతో రెండవ విడతలో ఇచ్చిన మాట ప్రకారం ఫంక్షన్ హాల్ షెడ్డుల నిర్మాణాలకి ఈ రోజు భూమి పూజ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కామారెడ్డి అసంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి కుల సంఘ సభ్యులు, బిజెపి మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# లారీలు రాక కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం బస్తాలు

* **కొనుగోలు కేంద్రాల్లో రైతుల అవస్థలు**
* **ఎగుమతి కోసం కొందరు.. కొనుగోలు కోసం మరికొందరు**
* **లారీలు వచ్చేలా చూడాలని అధికారులకు వినతి**

**నాగిరెడ్డిపేట్,నవంబర్21(ప్రజాజ్యోతి):** ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం అమ్ముకోవడానికి రైతులు తీవ్ర గోసలు పడుతున్నారు.అధిక వర్షాల వల్ల ఇప్పటికే రైతులకు దిగుబడి తక్కువ వచ్చిన ఉన్న ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు అవస్థలు పడుతున్నారు. నాగిరెడ్డిపేట్ మండలంలోని చినూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో లారీలు రాకపోవడంతో ధాన్యం బస్తాలు పేరుకుపోతున్నాయి. తూకం వేసి వారం గడిచినా లారీలు రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత వారం రోజులుగా లారీలు రాకపోవడంతో 670 బస్తాలు కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయాయని,కొనుగోలు కేంద్రంలో ధాన్యం బస్తాలు నిలువ ఉండడంతో తరుగు అధికంగా పోయే అవకాశం ఉందని,ఒకవైపు జిల్లా అధికారులు ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీచేసినప్పటికీ,రైస్ మిల్లర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,దీంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోతున్నాయని రైతులు వాపోతున్నారు. రైతులు ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చి లారీల కొరతతో కాంటాలు కూడా చెయ్యడం లేదని,తూకం వేసిన ధాన్యం బస్తాలను ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించకపోవడంతో అవి కొనుగోలు కేంద్రంలోనే పేరుకుపోతున్నాయని నిల్వ ఉన్న ధాన్యం ఎండిపోయి బరువు తగ్గిపోయి నష్టం జరిగేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. లారీల కోసం అటు హమాలీలు,ఇటు రైతులు రోజుల తరబడి ఎదురు చూస్తున్నామని రైతులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దాన్యం బస్తాలను రైస్ మిల్లుకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు కాంత రెడ్డి



రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన దాన్యం లారీలు రాకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షుడు కాంత రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ధాన్యం కాంట అయి వారం రోజులు దాటుతున్న లారీలు రాక ఎగుమతి కావడం లేదు.ఇదేమిటని అధికారులను,నిర్వాహకులను ప్రశ్నించిన వారి నుంచి సరైన జవాబు రావడం లేదు.త్వరితగతిన కాంటాలు అయినా ధాన్యం బస్తాలను ఎగుమతి చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### వారం రోజుల నుంచి లారీ రాలే..
### : బీరప్ప,రైతు,చినూర్



నావి 230 సంచుల దాన్యం కొనుగోలు కేంద్రంలోనే ఉన్నాయి. వారం రోజులవుతున్నాఇప్పటివరకు ఒక్క లారీ రాలే,మా గ్రామానికి లారీలే రావడం లేదు. సెంటర్ ఇంచార్జి,అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు. లారీలు వస్తాయి అంటున్నారు కానీ ఇప్పటి వరకు రాలేదు.దింతో కొనుగోలు కేంద్రంలోధాన్యం నిల్వ ఉన్నాయి.ఈ నిల్వ ఉన్న బస్తాలతో రాత్రింబవళ్ళు కాపు కాయాల్సి వస్తుంది ఒక వైపు పందుల బెడదతో భయంగా ఉంది ఇప్పటికైనా అధికారులు స్పందించి లారీలు వచ్చేలా చూడాలి.

### ఐకేపీ ఏపీఎం రాంనారాయణ గౌడ్

కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం బస్తాలతో వెల్లిన లారీ అన్‌లోడ్ కావడానికి కొంత సమయం పడుతోందని,దాని వల్ల లారీలు కేంద్రానికి రావడానికి ఆలస్యం అవుతుందని, దింతో సమస్య ఏర్పడిందని,చినూర్ గ్రామానికి శుక్రవారం ఉదయం ఒకరి లారీ వచ్చి రైస్ మిల్లుకు వెళ్లిందని,లారీల సమస్యపై ఉన్నతాధికారులతో మాట్లాడి లారీలు తెప్పించి,తూకం వేసిన బస్తాలు పంపిన వెంటనే పంపుతాం అని తెలిపారు.

# వడ్ల బోనస్ అడుగుతే రైతులపై కేసులు పెట్టడం సరికాదు

* **రాష్ట్ర మాజీ జడ్పిటిసి ల ఫోరం ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి**

నాగిరెడ్డిపేట్ ,నవంబర్21(ప్రజాజ్యోతి): కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో మంత్రి సితక్కను రైతులు యాసంగి సన్నం వడ్ల రూ.500 బోనస్ ఇవ్వాలని అడుగుతే రైతులపై కేసులు పెట్టడం సరికాదని రాష్ట్ర మాజీ జడ్పిటిసి ల ఫోరం ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి సీతక్కను రైతులు బోనస్, వడ్ల కొనుగోలును త్వరగతి చేయాలని వినతిపత్రం అందించాడనికి వెళ్లిన రైతులను దురుసుగా ప్రవర్తించి ,పోలీసులుతో కేసులు పెట్టడం అన్నదాతలను,



అబాసు పాలు చేస్తూ, భయభ్రాంతులకు గురి చేయడం సమంజసము కాదని ,రైతులపై పెట్టిన కేసులను వెంటనే విరమించుకోవాలని, లేని యెడల రైతుల పక్షాన పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ సిద్ధమని డిమాండ్ చేశారు.




## ధర్పల్లి ఆదర్శ పాఠశాలలో ఆర్థిక క్రమశిక్షణపై (ఫైనాన్షియల్ లిటరసీ)అవగాహన కార్యక్రమం

ధర్పల్లి: నవంబర్/ 21;(ప్రజా జ్యోతి) : ధర్పల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆర్థిక అక్షరాస్యత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రిటైర్డ్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ వాలంటీర్ కల్పన ప్రిన్సిపల్,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాలైన ఇన్సూరెన్స్ స్కీములు, పెన్షన్ పథకాలు, వివిధ రకాలైన బ్యాంక్ అకౌంట్స్, సైబర్ క్రైమ్ వంటి వివిధ అంశాల పైన విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం పైన విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు



## పాఠశాలను సందర్శించిన అసిస్టెంట్ డైరెక్టర్ శివకృష్ణ

ఇందల్వాయి, నవంబర్ 21,(ప్రజా జ్యోతి న్యూస్ ): ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను స్పెషల్ కంపైన్ 5.0 లో భాగంగా అసిస్టెంట్ డైరెక్టర్ శివకృష్ణ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని, కిచెన్ గార్డెన్ ను , పాఠశాలలో ఉన్నటువంటి అవసరమైన సదుపాయాలను, పరిశీలించడం జరిగింది. బోధనేతర విషయాల్లో విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆయన కోరారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల గురించి గానీ సదుపాయాల గురించి గానీ తమ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబైల్ జేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు ఎస్. వెంకట్రామిరెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు ఏ. లక్ష్మీ నాథం, రాజేశ్వర్,శ్యామ్ రావు, గోపి, తిరుపతి, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో ఆహారం కొరత

## కోనసముందర్ గ్రామానికి వచ్చిన కొండముచ్చు

కమ్మర్ పల్లి, నవంబర్ 21, ప్రజా జ్యోతి : కమ్మర్ పల్లి మండలం కోనసముందర్ గ్రామంలోకి వచ్చిన కొండముచ్చు అడవి ప్రాంతాల్లో ఆహార లభ్యత తగ్గిపోతుండటంతో వన్యప్రాణులు ఎప్పటికప్పుడు గ్రామాల దిశగా వస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. కోనసముందర్ గ్రామంలో సంచరించడంతో కనిపించిన ఆ ప్రాణికి ప్రజలు బిస్కెట్లు ఇవ్వడంతో బిస్కెట్లు తింటూ గ్రామస్తుల్లో తిరుగుతుంది. ,గత కొంత కాలంగా ఇలాంటివి వరుసగా జరుగుతున్నాయని గ్రామస్థులు అంటున్నారు. అయినప్పటికీ అడవి శాఖ స్పందన మాత్రం కనీసం కనిపించడం లేదని వారు మండిపడుతున్నారు.



### * కోట్లాది రూపాయల బడ్జెట్... నేలమట్టమైందా?

గత ప్రభుత్వం హయాంలో వన్యప్రాణుల సంరక్షణ పేరుతో కోట్లాది రూపాయలు బడ్జెట్ కేటాయించామని చెప్పినా శూన్యం కనిపిస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అడవుల్లో నీటి సోర్సులు,ఆహార ఏర్పాట్లు,రక్షణ చర్యలు ఏవి కనిపించకపోవడంతో వన్యప్రాణులు గ్రామాలవైపు రావడం పెరుగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బడ్జెట్ కేటాయించామని చెప్పడమే గానీ అమలు మాత్రం కాగితాల మీదే ఉంది.అందుకే ఇవాళ కొండముచ్చు,రేపు ఇంకేదో జంతువు కూడా గ్రామాల్లోకి రావచ్చు,అని గ్రామ ప్రజలు అంటున్నారు. గ్రామంలో గజిబిజిగా సంచరించిన కొండముచ్చును తక్షణమే వన్యప్రాణి సంరక్షణపై విభాగం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నార చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి ఉన్నట్లు సమాచారం. గ్రామాలకు వన్యప్రాణులు రాకుండా భద్రత అందేలా ఇప్పుడున్న ప్రభుత్వం మైన చర్యలు చేపట్టాలంటూ ప్రజలు కోరుతున్నారు.

# మంచిపలో పల్లె నూతన దావకాన ప్రారంభం

### * పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప రిజర్వాయర్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి


నిజామాబాదు రూరల్: నవంబర్, 21 (ప్రజా జ్యోతి) : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుంది, మంచిప్ప గ్రామం మరియు పరిసర తండాలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి స్పష్టం చేశారు. మంచిప్ప గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామస్తులకు, చుట్టుపక్కల తండాలకు ఈ దవాఖాన ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, వ్యాధిగ్రస్తులు నాణ్యమైన వైద్యం పొందడానికి ఇది పెద్ద సహాయమని తెలిపారు. పాత డిజైన్ ప్రకారమే రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుంది, ఒక్క గుంట భూమి కూడా ప్రజల నుంచి తీసుకోబోదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, కోటి మంది మహిళలను



కోటీశ్వరులు చేయడమే లక్ష్యం అని పేర్కొన్నారు.మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి లక్షా 50 వేల రుణ భరోసా కల్పించామని చెప్పారు.మహిళా సంఘాలు కలిసి బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే మోడల్, సోలార్ ప్లాంట్ ల ద్వారా విద్యుత్ సరఫరా వంటి వినూత్న కార్యక్రమాలు ప్రభుత్వానికి బలం చేకూర్చుతున్నాయని తెలిపారు.అదే విధంగా,మునుపటి ప్రభుత్వంలో మంచిప్ప రిజర్వాయర్ పరిమాణం పెంచే నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలతో కలిసి తాము కూడా నిరసన తెలిపిన విషయాన్నిగుర్తుచేసుకున్నారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పాత డిజైన్‌కే కట్టుబడి ఉన్నామని అన్నారు. గ్రామాభివృద్ధిపై మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో మంచిప్ప బ్యాంకును ఎత్తివేయాలని ప్రయత్నించగా, తాము గెలవగానే ఆ నిర్ణయాన్ని నిలిపివేసినట్లు తెలిపారు. త్వరలో క్రొత్త బ్యాంక్ భవనాన్ని ప్రారంభించబోతున్నాము అని చెప్పారు. రాబోయే మూడు సంవత్సరాల్లో మంచిప్ప గ్రామంలో ఎవరూ ఇల్లు లేకుండా ఉండకుండా, అందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాము అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, మండల అధ్యక్షులు సాయి రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రాజేష్, మాజీ జెడ్పిటిసి మోహన్, మాజీ ఎంపీటీసీ శంకర్, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మరియు స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటా ఇందిరమ్మ చీరలు

కమ్మర్ పల్లి, నవంబర్ 21.ప్రజా జ్యోతి : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 18 ఏండ్లు పై బడిన మహిళల కు కోటి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఈ నెల 19వ తేదీన ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లో తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. దాంట్లో భాగం మొదటి దశలో గ్రామీణ ప్రాంతాల్లో గల 65 లక్షల మంది మహిళ లకు నవంబర్19 నుండి డిసెంబర్ 9వ తేది వరకు పంపిణీ చెయ్యాలని నిర్ణయించారు, దాంట్లో భాగంగా సెర్ప్ సీఈఓ ఆదేశానుసారం కమ్మర్పల్లి మండల ఐకెపి కేంద్రంలో ఈ రోజు విఓఏ లకు సమావేశం ఏర్పాటు చేసి చీరల పంపిణీ సంబంధించిన వీధి విధానాల పై అవగాహన కల్పించటం జరగింది. ఈ కార్యక్రమంలో ఏపీఎం గోపు.కిరణ్ కుమార్, సీసీ లు సుంకరి.నవీన్ కుమార్,G.భాగ్యవతి, పీర్యానాయక్, ఆడెల్లి.రవి, కొత్తపల్లి.అలేఖ్య, గంగాలలిత, సిబ్బంది అకౌంటెంట్ ధనలక్ష్మి, ఆపరేటర్,అనసూయ, అటెండర్ సత్తెమ్మ పాల్గొన్నారు





## పాఠశాల సమస్యలు పరిష్కరించండి

### ఒకే గదిలో ఐదు తరగతులు

ఇంధల్వాయి,(ప్రజా జ్యోతి న్యూస్ ) నవంబర్ 21 : ఇందల్వాయి మండల పరిధిలో గల గంగారాం తండాలోని ప్రాథమిక పాఠశాలలో ఒకే గధి లో ఐదు తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తేలిపారు. గతంలో పై ఉన్నతాధికారుల దృష్టికి,అలాగే ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు పట్టించుకున్న వారే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇలాగైతే తమ పిల్లల భవిష్యత్ ఏంటని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో అదనపు గదులు,ప్రహరీ గోడ నిర్మాణం కొరకు పలుమార్లు విన్నవించడం జరిగిందన్నారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల కొందరు యువకులు మద్యం సేవించి పాఠశాల ఆవరణలో తాగిన బాటిల్లను వదిలేస్తున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమకున్న సమస్యలు నూతన అదనపు గదులు,ప్రవరిగోడ నిర్మించే విధంగా కృషి చేయాలని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గంగారం తండా పాఠశాల పైన ప్రత్యేక శ్రద్ధ చూపి అదనపు గదులు,ప్రహరీ గోడ మంజూరు చేయించి నిర్మించే విధంగా చూడాలని వారు ఈ సందర్భంగా కోరారు.



## జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలి

* ఇండ్ల స్థలాలు కేటాయించి దాడుల నుంచి రక్షణ కల్పించాలి
* టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం

ఇందల్వాయి, నవంబర్ 21,(ప్రజా జ్యోతి న్యూస్ ): జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు తీరిపోయి ఏడాదిన్నర గడుస్తున్న ఇంకా స్టిక్కర్లతో కొనసాగిస్తున్నారని వాటి స్థానంలో కొత్త కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టిడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు కోరారు. రాష్ట్ర జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలు వేసి వెంటనే కొత్తవి జారీ చేయాలని డిమాండ్ చేశారు. టి డబ్ల్యూ జె ఎఫ్ హడ్ హాక్ కమిటీ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నిజాంబాద్ కలెక్టరేట్లో శుక్రవారం అడిషనల్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ జిల్లా కేంద్రాలతో పాటు నియోజకవర్గ కేంద్రాల్లో మండలాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. నిత్యం ఒత్తిడితో విధులు నిర్వర్తించే జర్నలిస్టులకు ఎలాంటి గొర్రెలు లేకుండా ప్రైవేటు కార్పొరేటు ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వాస్తవాలు వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై ఈ మధ్యకాలంలో దాడులు పెరుగుతున్నాయని అక్రమ కేసులు పరిపాటిగా మారాయని వాటిని నివారించేందుకు జర్నలిస్టుల రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు రామ్ చందర్, ఎం. భాస్కర్, కె.వెంకటేష్,ఎం. మధు, ఏ, అనిత, పరమేశ్వర్, రాజు, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం కళ్యాణ మండపానికి ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి తిరుపతిరెడ్డి భూమి పూజ

* నిజామాబాద్ రూరల్



నిజామాబాద్ రూరల్: నవంబర్, 21 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం మోపాల్ మండలంలోని కాస్ బాగ్ తాండలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం 20 లక్షల నిధులతో కూడిన గ్రామపంచాయతీ భవనానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కాస్ బాగ్ తాండ కు గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించుటకు నిధులు కేటాయించానని అన్నారు. ఆరు నెలల లోపే భవనాన్ని నిర్మించి ప్రారంభోత్సవానికి తయారు చేయాలని అధికారులను సూచించారు. అలాగే మోపాల్ మండల కేంద్రంలో కురుమ సంఘ కళ్యాణ మండపం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కురుమ కులస్తులకు కళ్యాణ మండపానికి తన వంతు నిధులు కేటాయిస్తానని చెప్పడం జరిగిందని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. త్వరగా భవన నిర్మాణం చేపట్టాలని తన సొంత ఎమ్మెల్యే నిధుల నుండి కేటాయిస్తాని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కురుమ సంఘ ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్క సంఘ సభ్యుడు కలిసి ఉండాలని, కళ్యాణ మండప నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని అన్నారు. సంఘ సభ్యులు అందరూ కలిసి ఇంకా కొంత చందాలు వేసుకొని, ఎక్కువ డబ్బులు జమ అయ్యేటట్టు చూసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు. అలాగే సారంగాపూర్ ఫ్యాక్టరీని బెల్లం ఫ్యాక్టరీగా మార్చడానికి ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి కట్టుబడి ఉందని, కేంద్ర ప్రభుత్వం దీన్ని అదుకుంటుందని ఎద్దేవా చేశారు. బిజెపి బీఆర్ఎస్ కలిపి పనిచేస్తున్నాయని , టిఆర్ఎస్ పార్టీ ఫామ్ హౌస్ కే పరిమితమైందని ఎద్దేవా చేశారు. ఎన్నికల రాగానే కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి, అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూడా చైర్మన్ కేశవ వేణు, ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, కురుమ సంఘ అధ్యక్షు, కార్యదర్శులు సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిరెడ్డి, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకార దినోత్సవం



ఎడపల్లి నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని గంగపుత్రులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మత్స్యకారుల సమస్యలు, వారి సంక్షేమం, అభివృద్ధి పై విస్తృతంగా చర్చ జరిగింది. సమావేశంలో మాట్లాడిన సంఘ నాయకులు మత్స్యకారుల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, ఆధునిక పద్ధతుల్లో చేపల పెంపకానికి అవసరమైన మార్గదర్శకాలు, విధివిధానాలు గురించి వివరించారు. ఆధునిక యుగంలో చేపల పెంపకాన్ని వృత్తిగా అభివృద్ధి చేయడం, మార్కెటింగ్ అవకాశాలను విస్తరించడం వంటి అంశాలపై కూడా చర్చ సాగింది. ఈ కార్యక్రమంలో గంగపుత్ర కుల సంఘం సభ్యులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వయోవృద్ధుల రక్షణపై అవగాహన




ఎడపల్లి నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : ఎడపల్లి మండలం పోచారం ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎడపల్లి ఆధ్వర్యంలో "తల్లిదండ్రుల, వయోవృద్ధుల రక్షణ, పోషణ మరియు సంక్షేమ చట్టం" పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే తల్లిదండ్రులు, వయోవృద్ధుల సేవ, రక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, నిబంధనలు, వాటి ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథం, సంఘ ప్రధాన కార్యదర్శి రాజలింగం, సభ్యులు సత్యనారాయణతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సిరికొండలో ముదిరాజుల ఐక్యత ఘనంగా

# ప్రతిధ్వనించిన సంఘ సమావేశం



*** పెద్దమ్మ సాక్షిగా కండువాలు ధరించి హక్కుల సాధనకు నడవాలనే దృఢసంకల్పం**

నిజామాబాద్ రూరల్, నవంబర్, 21 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండల కేంద్రంలో శుక్రవారం ముదిరాజుల ఐక్యతతో మార్మోగింది. సామాజిక బలాన్ని, సంఘటిత శక్తిని చాటిచెప్పే విధంగా ముదిరాజుల సంఘ సభ్యులు ఒకే వేదికపై సమావేశమై తమ హక్కుల కోసం, భవిష్యత్తు తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ఏకకంఠంతో నిర్ణయం తీసుకున్నారు. సమావేశ ప్రాంగణంలో ముదిరాజుల ఆరాధ్య దైవం పెద్దమ్మ విగ్రహం ముందు ప్రత్యేక పూజా కార్యక్రమం జరపగా, అనంతరం అందరూ ఒక్కొక్కరిగా కండువాలు ధరించి ఐక్యత ప్రమాణం చేశారు. సమాజం అభివృద్ధి, బీసీ రిజర్వేషన్ హక్కుల సాధన, ప్రభుత్వంలో మన వాణి వినిపించే బాధ్యత మన అందరిదీ ఇవన్నీ పెద్దమ్మ సాక్షిగా ప్రజల ముందే సభ్యులు గట్టిగా ప్రతిజ్ఞ చేశారు.

*** ఐక్యతే శక్తి – సభ్యుల పిలుపు**

సభ్యులు మాట్లాడుతూ.. "ముదిరాజులంతా ఒకే మాట, ఒకే హృదయం కావాలి. విభేదాలు మన అభివృద్ధికి అడ్డం. మన హక్కుల కోసం నడవాలంటే ముందుగా ఐక్యత కావాలి" అని స్పష్టం చేశారు. సమావేశంలో యువత అధిక సంఖ్యలో పాల్గొనడం ఆందోళనను ఆశగా మార్చిందని పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థాయిలో నాయకులు, పెద్దలు, యువకులు కలిసి సమన్వయంతో పనిచేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడంలో గ్రామ సంఘం నాయకత్వం కీలకంగా వ్యవహరించింది. కార్యక్రమంలో ప్రధానంగా పాల్గొన్నవారు. గ్రామ సంఘం అధ్యక్షుడు గ్యామ సంజీవ్, సొప్పరి బాలయ్య, పల్లె రాజులు,గోరువంతుల జలంధర్, గ్యామ శోభన్,సతీష్, గ్యామ ప్రశాంత్ గ్యామ వినోద్ తో పాటు సంఘ సభ్యులు, పెద్దమ్మ భక్తులు, యువతీయువకులు భారీగా హాజరయ్యారు.ఈ సమావేశం ద్వారా సిరికొండ ముదిరాజుల సంఘం మరోసారి ఐక్యత బానరాన్ని ఎగరేసి, హక్కుల సాధన దిశగా కొత్త ప్రయాణాన్నిమొదలుపెట్టిందని సభ్యులు పేర్కొన్నారు. "ముదిరాజుల ఐక్యత - మన సమాజ భవిష్యత్తు" అనే భావంతో కార్యక్రమం ముగిసింది.

# బార్లను తలపిస్తున్న బెల్టు షాపులు

భిక్కనూరు నవంబర్ 21 (ప్రజాజ్యోతి) : పల్లెల్లో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. పల్లెలు మొదలుకొని మారుముల గ్రామాల వరకు రాత్రింబవళ్లు మత్తులో ఊగుతున్నాయి. గ్రామాలు,తండాల్లో పుట్టగొడుగుల్లాగా బెల్టు షాపులు వెలుస్తున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అనేకమంది బెల్టు షాపుల్లో మద్యం కొనుగోలు చేసి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. అప్పులు చేసి తాగడంతో కాపురాలు వీధి పాలవుతున్నాయి. జిల్లాలోని పలు మండలాలలో అధికారిక వైన్ షాప్ కు నిత్యం వచ్చే మద్యం ప్రియులకు ఎమ్మార్పీ ధరకు అమ్మకాలు చేస్తున్నారు. కానీ సిండికేట్ కారణంతో విచ్చలవిడిగా ముందుగానే బెల్ట్ షాపులకు మందు సప్లై సమయానికి అరగంట ముందే షాప్ క్లోజ్ చేస్తున్నారు. అదేంటని మందుబాబులు అడిగితే లెక్కలు చేసుకుంటున్నాం షాప్ క్లోజ్ అయింది అంటున్నారు.గత్యంతరం లేక బెల్టు షాపులకు వెళ్లడంతో మూడు పువ్వులు ఆరు కాయలుగా పెరుగుతున్న దందా. బెల్టు షాపు నిర్వాహకులు క్వార్టర్ పై ప10 రూపాయలు, హాఫ్ పై ₹20, ఫుల్లు పై 80 రూపాయలు, బీరుపై 20 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు.వైన్ షాపుల్లో ఉండే ప్రతి ఒక బ్రాండ్ బెల్ట్ షాపుల్లో ఉండడం గమనార్హం? ప్రతి ఒక్క గ్రామంలో గల్లి గల్లికి బెల్టు షాపులు వెలవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి, ఒక్క మాటలో చెప్పాలంటే సంబంధిత అధికారులు, పోలీసు కేవలం గుడుంబా స్థావరాలు పైనే దృష్టి పెట్టడంతో పరోక్షంగా బెల్టు షాపుల నిర్వహణకులను పెంచి పోషించినట్లు ఉందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

*** పచ్చని సంసారాల్లో మద్యం చిచ్చు**

మరియు విచ్చలవిడిగా గ్రామాల్లో దొరుకుతున్న కల్తీ కల్లు మరియు మద్యం పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతుంది. ఊరు రా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. అంతే జోరుగా కల్తీ కల్లు ఏరులై పారుతుంది. దీంతో పొద్దంతా పనిచేసే సంపాదించిన సొమ్మును మద్యానికి వెచ్చించి కుటుంబాలను వీధిన పడేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ మరియు కల్తీకల్లుతో యువత పెడదారి పడుతుంది ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో జరుగుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

*** గ్రామాల్లో బెల్ట్ షాపుల వేలం పాటలు**

మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణకు వేలం వేస్తున్నారు. గ్రామ పెద్దలంతా కలిసి గ్రామ అభివృద్ధి కోసం కొంత సొమ్ము ఇవ్వాలని తీర్మానాలు సైతం చేస్తున్నారు. ఈ సొమ్మును గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు వాడుతున్నారు. మండలంలో లక్షలలో వేలం పాటలు జరుగుతున్నాయి. ఏడాది నుంచి 2 ఏళ్ల పాటు గ్రామంలో మద్యం విక్రయాలు నిర్వహించుకునేందుకు వైన్ షాపుల యజమానులు కూడా అనధికారికంగా తీర్మానం ఇస్తున్నారు. ఇలా అనేక గ్రామాల్లో ఈ తంతు కొనసాగుతుంది.

*** అధికారుల కనుసన్నాల్లోనేనా...?**

మండల వ్యాప్తంగా ప్రతినెల బెల్ట్ షాపుల ద్వారా లక్షల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. వైన్స్ యజమానులు, ఎక్సైజ్ పోలీసు అధికారుల అండదండలతో మండలాల్లోని గ్రామాల్లో వేలంపాట ద్వారా సుమారు 7 లక్షల నుండి తొమ్మిది లక్షల వరకు వేలం పాటలు పాడి బెల్ట్ షాపులను దక్కించుకుంటున్నారూ. ఈ విధంగా గ్రామస్థాయి రాజకీయ నాయకుల నుండి పై స్థాయి రాజకీయ నాయకుల అండదండలతో ఎక్సైజ్ శాఖ కనుసన్నాల్లో బెల్ట్ షాపులు ఏర్పాటు అవుతున్నాయా? మద్యం అధికారికంగా విక్రయించడానికి ప్రభుత్వం ఎక్సైజ్ అధికారుల ద్వారా మద్యం వ్యాపారులపై ఒత్తిడి తీసుకువస్తుందని, ఈ క్రమంలోనే మద్యం వ్యాపారులు సిండికేట్ గా మారి ఎక్కువ ధరలకు ఊరూరా బెల్టు షాపులు పెట్టి అనధికారికంగా అమ్ముతున్నారన్న విమర్శలు ఉన్నాయి.

*** యువత పెడదారికి ఎవరు బాధ్యత..?**

గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా బలపడిన కుటుంబాలు ఉండవు. కాబట్టి కాస్తంత సేద తీర్చుకో నీకు కల్లుబట్టిలలో అమ్మే కల్లు సేవిస్తూ విశ్రాంతి తీసుకునేవారు ఉన్నారు. కానీ నేటి తరుణంలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు గల్లి గల్లీలలో జోరుగా విక్రయించడం వలన యువత కాస్త పెడదారి పట్టే అవకాశాలు లేకపోలేదు. ఈ రోజుల్లో జరుగుతున్న బెట్టింగులు, కానీ క్రికెట్ ఫిక్సింగ్,గాని ముఖ్యంగా బర్తడే పార్టీ,పెండ్లి డిన్నర్,దావతు, రిసెప్షన్ దావతులు,భరత్ కార్యక్రమాలను విచ్చలవిడిగా నిర్వహిస్తున్న తరుణంలో మద్యాన్ని సేవించడం ఒక ట్రెండ్ గా మారింది. తద్వారా యువత మత్తుకు బానిసై వివిధ రకాల నేరాలు చేసి నేరస్తులుగా మారి సంఘవిద్రోహ చర్యలకు పాల్పడుతున్నారు. దీనికి బాధ్యులు ఎవరు.?

**తనిఖీల పేరుతో కాలయాపన**

సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీల పేరుతో కాలయాపన చేయడం మానేసి, ఇకనైనా మద్యం, కల్తీ కల్లు దుకాణాలపై శ్రద్ధ పెడితే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయి. ప్రస్తుతం రాష్ట్రంలో, జిల్లాల్లో జరుగుతున్న అనేక రోడ్డుప్రమాదాలు, హత్యలు, నేరాలు జరగడానికి ప్రధాన కారణంగా విచ్చలవిడిగా మద్యం సేవించడం. మద్యం మత్తులో మందు బాబులు పేట్రేగిపోయి వివిధ దౌర్జన్యాలకు, విధ్వంసాలకు కారణమవుతూ, వారికి సంబంధించిన కుటుంబాలలో కల్లోలను సృష్టిస్తూ, కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు. ఇకనైనా ఎక్సైజ్ శాఖ కట్టుదిట్టమైన మార్గదర్శకాలతో ప్రజలలో అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

## జైతాపూర్‌లో శ్రీ మహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవం



ఎడపల్లి, నవంబర్ 21(ప్రజాజ్యోతి) : ఎడపల్లి మండలంలోని జైతాపూర్ గ్రామంలో శుక్రవారం శ్రీ మహాలక్ష్మి ఆలయం తొలి వార్షికోత్సవ వేడుకలను భక్తిపూర్వకంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, గణపతి పూజ, హోమం నిర్వహించారు. అనంతరం కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు సాయిరెడ్డి, కనకయ్య, రాజాశేఖర్, రాజ్‌కుమార్, చంద్రం, నర్సయ్యతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ పరీక్షల్లో ముగ్గురు డిబార్



నిజామాబాద్ రూరల్: నవంబర్, 21 (ప్రజా జ్యోతి) : తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ సీ బీ సీ ఎస్ ఒకటవ,మూడవ,ఐదవ, సెమిస్టర్ (రెగ్యులర్) రెండవ, నాల్గవ, ఆరవ, సెమిస్టర్ (2021, 2022, 2023, 2024, 2025 బ్యాచ్‌ల) బ్యాక్ లాగ్ థియరీ పరీక్షలు ఉమ్మడి జిల్లా వ్యాపితంగా 30 సెంటర్లలో జరుగుచున్నవి. రెండవ రోజు ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంట చంద్రశేఖర్ పలు సెంటర్లను పరిశీలించారు. ఉదయం జరిగిన పరీక్షలకు 1270 మంది విద్యార్థులు ఉండగా 1168 మంది విద్యార్థులు హాజరు అయ్యారు 101 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 4861 మంది విద్యార్థులు ఉండగా 4693 మంది విద్యార్థులు హాజరు కాగా 165 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. ఉదయం మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో కాపీయింగ్ కు పాల్పడిన నలుగురు విద్యార్థులను డిబార్ ( సి ఎస్ ఐ డిగ్రీ కాలేజీలో ఇద్దరు, గిరిరాజ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో ఒక్కరు, మంజీరా డిగ్రీ కాలేజ్ లో ఒకరు) చేసినారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య గంటా చంద్రశేఖర్ తెలిపారు.